

# నేడు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

- 'నిర్మలమ్మ' కరుణపై ఆశలు ■ ఆదిలాబాద్ - ఆర్మూర్ రైల్వేలైన్ ప్రస్తావన వచ్చేనా
- ఆదిలాబాద్‌లో విమానాశ్రయం, సీసీఐ పున: రుద్ధరణ కల నెరవేరేనా
- పెండింగ్ బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరయ్యేనా

ప్రతీ ఏడాది ఎదురుచూసినట్లే.. ఈసారీ కేంద్ర బడ్జెట్‌పై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులు ఆశలు పెట్టుకున్నారు. ఈసారైనా ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కరుణ చూపాలని కోరుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ జిల్లాకు వచ్చి మరీ ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదు. ఈసారైనా కేంద్రం కరుణిస్తుందేమోనన్న ఆశలు జిల్లా వాసుల్లో ఉన్నాయి. పార్లమెంట్‌లో శనివారం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కేంద్రంతో సంబంధమున్న పలు అంశాలను జిల్లావాసులు చర్చిస్తున్నారు.

5లో


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 1 ఫిబ్రవరి 2025 | ■ 11 పేజీలు





# ఆదివాసీల సంక్షేమానికి భరోసా

## నాగోబా దర్బార్ వేదికగా అధికారులు, ప్రజాప్రతినిధులు

- నాగోబా దర్బార్‌పై ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఎఫెక్ట్?
- నాగోబా దర్బార్‌లో 'కోడ్'తో అంతా గజిబిజి..
- ఈ యేడు అధికారులతో దర్బార్ నిర్వహణ..
- వేదికపైకి నాయకుల రాకతో అధికారుల హైరానా
- ప్రజాప్రతినిధుల రాకతో పక్క గదిలోకి వెళ్లిన వైనం..
- విస్తుపోయిన ఆదివాసీ సంఘాల నేతలు..
- గదిలోకి వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఆదివాసీలు
- నాగోబాను దర్శించుకుంటున్న ఎంపీ, ఎమ్మెల్యేలు..

■ ప్రభాత సమాచారం, ఇంద్రవెల్లి

ఆదివాసీలు అత్యంత పవిత్రంగా పూజలు చేసే నాగోబా సన్నిధిలో శుక్రవారం జరిగిన దర్బార్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల వేడి తలిగింది. నాగోబా దర్బార్‌ను ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం దృష్ట్యా ఈ యేడు జిల్లా అధికారులు నిర్వహించారు. ముందుగా నాగోబాకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్, ఆలయ చైర్మన్ మెస్రం ఆనంద్ రావ్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్, డీఎఫ్ఓ ప్రశాంత్ పాటిల్, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, రాయి సెంటర్ జిల్లా మేడి మెస్రం దుర్గు, ఐటీడీఏ ఏపీఓ వసంత రావ్, పీవీటీజీ ఏపీఓ మనోహర్ జిల్లా స్థాయి అధికారులు, మెస్రం వంశీయులు పూజలు చేశారు. అనంతరం ఆదివాసీల నుంచి వినతులు స్వీకరించే సమయంలో ప్రజాప్రతినిధులు స్టేజ్ వద్దకు రాగానే ఒక్కసారిగా స్టేజీపై ఉన్న జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, ఎస్పీ, ఉట్నూర్ ఏఎస్పీ, సబ్ కలెక్టర్‌తో పాటుగా అధికారులు వెళ్లిపోవడంతో దర్బార్‌లో పాల్గొన్న ఆదివాసులు, ప్రజలకు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు వేరు వేరుగా ఉపన్యాసాలు ఇచ్చారు.




ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో

# సీనియర్ జర్నలిస్టు సయ్యద్ కరీం

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జర్నలిస్టుగా, సామాజిక కార్యకర్తగా సూపరిచితుడైనా సయ్యద్ కరీం..
- 2013లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి
- మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికల బరిలోకి సయ్యద్ కరీం..
- నాలుగు దశబ్దాలుగా జర్నలిస్టుగా పని చేసిన అనుభవం

త్వరలో జరుగనున్న ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు సయ్యద్ కరీం దిగనున్నారు. పోటీ చేసేందుకు అయన అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. జర్నలిస్టుగా, సామాజిక కార్యకర్తగా అందరికి సూపరిచితుడైనా సయ్యద్ కరీం నాలుగు దశబ్దాలుగా ప్రధాన తెలుగు దినపత్రికల్లో పని చేసిన ఆయన అనేక సమస్యలను వెలికి తీసి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రధాన పాత్ర పోషించారు.



# అచ్చం అడవి బిడ్డల వస్త్రాధారణలో

- ఆదివాసీల కట్టు,బొట్టుతో ఆకట్టుకున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ధోతి, పంచెతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు

అడవి బిడ్డల ఆరాధ్య దైవమైన నాగోబా జాతరలో మంత్రి సీతక్క వస్త్రాధారణ మహిళలను విశేషంగా ఆకుట్టుకుంది. మెడనిండుగా ఆభరణాలు ధరించి మణికట్టుకు దండలకు కడియాలు, నడుముకు వడ్డాణం ధరించి అడవిపూల సౌరభాలతో ముగ్ధ మోహనంగా, ముద్ద బంతి పూవుల తయారై అచ్చం అడవి ఒడిలో బతుకు పోరాటం చేస్తున్న ఆదివాసీ మహిళలాగా సీతక్క కనిపించించింది. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంచెలో కనిపించారు.

# ఎక్కడున్నారో.. ఎలా ఉన్నారో..!

11లో

- కుంభమేళాలో తప్పిపోయిన కడెంకు చెందిన నలుగురు అక్కా చెల్లెళ్లు
- బెల్లపు సత్తెవ్వ, ఏనుగుల బుచ్చవ్వ, బీర్ల నర్సవ్వ, ఆది రాజవ్వ
- బాధితులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు





మావల అడవుల్లో అటవీ శాఖ సీసీ కెమెరాకు చిక్కిన హైనా

వసంత పంచమిని ఘనంగా

# నిర్వహించాలి

- భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలుతీసుకోవాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశం
- ఏర్పాట్లపై ఆలయాధికారులతో సమీక్షా సమావేశం
- ఆలయ పరిసరాలు, పుష్కరఘాట్‌ల పరిశీలన

పంచమి ఏర్పాట్లను నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పరిశీలించారు. పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు వీలుగా ఏర్పాటు చేసిన అక్షరాభ్యాస మండపాలు, వసతి కేంద్రాలు, క్యూలైన్లను పరిశీలించారు. ఆలయానికి వెళ్లే మార్గాల్లో పలు సూచనలు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

వివరాలు 3లో







### ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల

# ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ■ వివిధ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం

**మంచిర్యాల, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్.-2020లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో మున్సిపల్ కమిషనర్లు, నీటిపారుదల శాఖ అధికారులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను ఫిబ్రవరి 20వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వార్డుల నుంచి ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని, బయో మైనింగ్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 10 లక్షల రూపాయల నిధులతో కంపోస్ట్ షెడ్డు నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ సమన్వయంతో వార్డులలో పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా నిల్వచేసి అందించేలా వివరించాలని తెలిపారు. అన్ని వార్డులలో నిరంతరాయంగా ప్రతిరోజు తాగునీటి సరఫరా జరిగేలా పర్యవేక్షించాలని, వేసవికాలం సమీపిస్తున్నందున తాగునీటి సరఫరాపై ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, సరైన అనుమతులు లేని నిర్మాణాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, సరైన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10 రోజులలోగా రియలెస్టిక్ బడ్జెట్ తయారుచేసి నివేదిక సమర్పించాలని, మున్సిపల్ పరిధిలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణపై పర్యవేక్షించాలని తెలిపారు. పారిశుధ్య వాహనాలను సక్రమంగా నిర్వహించాలని, మున్సిపల్ పరిధిలో ఇంటి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేసే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

## గద్దర్‌కు ఘన నివాళి



**జన్నారం, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలను జన్నారం మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తాడిత పిడత వర్గాలకు సమ న్యాయం కోసం తన ఆట పాటల ద్వారా జీవితాంతం పోరాటం చేసిన విప్లవ కవి, ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్ తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన ప్రజా కవి ప్రజా గాయకుడు ప్రజా యుద్ధనౌక మన గద్దర్ అన్న అని గద్దర్ అన్న ఒక విప్లవం గద్దర్ అన్న ఒక లెజెండ్ అని వారు కొనియాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు బహుజన బడుగు బలహీన వర్గాల కోసం వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. గద్దర్ అన్న యొక్క స్ఫూర్తి తీసుకొని వారి అడుగుజాడలలో నడుస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, మాల మహానాడు మండల అధ్యక్షులు దాముక కరుణాకర్ ఏఎంసీ, వైస్ చైర్మన్, ఫసి ఉల్లహ మాజీ మండల అధ్యక్షులు జక్కుల సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్, నాయకులు సుభాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, మిక్కిలినేని రాజశేఖర్, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు భరత్ కుమార్, మాజీ ఎంపిటిసి రియాజుద్దీన్ పాల్గొన్నారు.

## నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్

**ఖానాపూర్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని ఖానాపూర్ సీఐ సైదారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో సాయంత్రం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలో నెంబర్ ప్లేట్లు, సరైన సర్టిఫికెట్లు లేని పలు వాహనాలను పోలీసులు సీజ్‌చేశారు. సీఐ మాట్లాడుతూ.. కార్డన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం ప్రజలను అప్రమత్తం చేయడమే అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రయాణించే సమయంలో వాహనాల అన్ని సర్టిఫికెట్లను వెంట ఉంచుకోవాలన్నారు.

## ఆదిలాబాద్ అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు రావాలి



రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నేతలు

**ఆదిలాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
కేంద్రం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌లో జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీసీఐ సాధన కమిటీ కన్వీనర్ దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సాధన కమిటీ కన్వీనర్, సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాధన కమిటీ కన్వీనర్ దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫిబ్రవరి 1వ తేదిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో వెనకబడిన ఆదిలాబాద్ కు బడ్జెట్లో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, సీసీఐని పునఃప్రారంభించాలని తీర్మాణం చేశారు. కేంద్ర బిందువులైన సిమెంట్ కార్పొరేషన్ పునఃప్రారంభం కావడానికి, విమానాశ్రయం నిర్మాణానికి, ఆదిలాబాద్ నుండీ ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు, సెంట్రల్ యూనివర్సిటీ, టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వెనకబడిన జిల్లాగా పేరొందిన ఆదిలాబాద్ ను అభివృద్ధి చేయాలంటే ముఖ్యంగా మూతపడిన సీసీఐని తెరిపించాలన్నారు. అదే విధంగా ఆదిలాబాద్ ప్రజల చిరకాలవంచ అయిన ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వేలైన్ తో పాటు విమానశ్రమయం, టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేయాలన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు బీజేపీ రుణపడి ఉందని, ఇక్కడి నుంచి రెండు సార్లు ఎంపీ స్థానాలతో పాటు ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 8 మంది ఎమ్మెల్యేల్లో నలుగురు ఉమ్మడి జిల్లాకు చెందిన వారే ఉన్నారన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టే బడ్జెట్లో అధిక నిధులు తీసుకురావడంతో పాటు సీసీఐ పునః ప్రారంభంపై ఎంపీ, ఎమ్మెల్యేలు కేంద్రాన్ని ఒప్పించాలన్నారు. లేని పక్షంలో పోరాటం చేయాలని వారికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గెలిపించిన ప్రజలే ఓడిస్తారన్న విషయన్ని గ్రహించాలని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు విజ్జగిరి నారాయణ, పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్రదేవేందర్, నాయకులు చిల్కా దేవిదాస్, సీపీఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వెంకట్, రైతు జేఏసీ నాయకులు బండి దత్తాత్రి, లోకరీ పోశెట్టి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి జమున, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లంక రాఘవులు పాల్గొన్నారు.



### అభయారణ్యంలోని ప్రధాన ప్రాంతం గుండా వెళ్లే వాహనాలకు

## పర్యావరణ రుసుము

జిల్లా అటవీ అధికారి శివ్ఆశిష్ సింగ్

**మంచిర్యాల, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని చెన్నూరు డివిజన్ ప్రాణహిత కృష్ణ జింకల వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన ప్రాంతం గుండా వెళ్లే వాహనాల నుండి పర్యావరణ రుసుము వసూలు చేయడం కోసం ప్రతిపాదించడం జరిగిందని జిల్లా అటవీ అధికారి శివ్ఆశిష్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూరు డివిజన్ పరిధిలోని ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యంలోకి ప్రవేశించే వాహనాలకు పర్యావరణ రుసుము వసూలు చేసేందుకు యెంచపల్లి రక్షిత అటవీ ప్రాంతంలోని కంపార్ట్మెంట్ నం.329 లో, కోటపల్లి క్షేత్రంలోని పార్పల్లి, చెన్నూర్ క్షేత్రంలోని కిష్టంపేట బీట్ వై-జంక్షన్ వద్ద 2 చెక్ పాయింట్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. అభయారణ్యంలోని ప్రధాన ప్రాంతం గుండా వెళ్లే రహదారిలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, వాటర్ బాటిల్లు, విస్మరించిన ఆహార పదార్థాలు లేకుండా ఉంచడం ప్రధాన ఉద్దేశంగా పర్యావరణ రుసుము వసూలు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా నరేష్

**సారంగాపూర్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
మండల అధ్యక్షునిగా కాల్వ నరేష్‌ను నియమిస్తూ శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. అనంతరం మండల అధ్యక్షులు నరేష్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా బీజే నరేష్ మాట్లాడారు.. నన్ను అధ్యక్షులుగా నియమించినదుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## యూటర్న్ ఏర్పాటు చేయాలని రోడ్డుపై రాస్తారోకో



**ముథోల్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
మండలంలోని తరోడా తాండ గ్రామస్తులు రోడ్డుపై యూటర్న్ (డివైడర్ల ఓపెనింగ్)ఏర్పాటు చేయాలని శుక్రవారం బైంసా- బాసర రహదారిపై రాస్తారోకో చేశారు. బైంసా నుండి పకీరాబాద్- బోధన్ వరకు సుమారు 50కిలోమీటర్ల పొడుగున నిర్మిస్తున్న161బి, డబుల్ రోడ్డు పనులులో భాగంగా ముథోల్-తరోడా గ్రామాల మధ్య తరోడా తండాకు వెళ్లే మార్గం వద్ద యూటర్న్ ఏర్పటుచేయాలని తండా వాసులు డిమాండ్ చేశారు. తాము వెళ్లాలంటే కిలోమీటర్ చుట్టూ తిరిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు పలుమార్లు అధికారులకు కాంట్రాక్టర్ విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు కచ్చితంగా రోడ్డు పైనాయూ టర్న్ ఏర్పాటు చేసినట్లయితే సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు సుమారు 25 నిమిషాల పాటు రోడ్డుపై రాస్తారోకో చేయడంతో ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి ఈ విషయం తెలుసుకున్న ముథోల్ సిఐ మల్లేష్ ,ఎస్సై సంజీవ్ లు సంఘటన స్థలంకు చేరుకొని ఆందోళనకారులను శాంతింప చేసే ప్రయత్నం చేశారు. తమ గ్రామంలో 50 కుటుంబాల గాను 300 మంది జనాభా 200ఓటర్లు ఉన్నారని అను నిత్యం పని కోసం రాకపోకలు కొనసాగిస్తామని దీనిలో భాగంగా యూటర్న్ ఏర్పాటు చేయకపోవడంతో సుమారు ఒకవైపు కిలోమీటర్ మరో పక్క అర కిలోమీటర్ తిరిగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు కచ్చితంగా యూటర్న్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడంతో సిఐ తమ కోరిక మేరకు సంబంధించి అధికారులతో మాట్లాడి తమకు న్యాయం జరిగేల చూస్తానని చెప్పడంతో ఆందోళనకారులు శాంతించారు దీంతో సిఐ,ఎస్సైలు ఇరువైపులా ఆగిపోయిన వాహనాల ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో తండవాసులు తదితరులు పాల్గొన్నారు.

- భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలుతీసుకోవాలి
- ఏర్పాట్లపై ఆలయాధికారులతో సమీక్ష
- ఆలయ పరిసరాలు, పుష్కరఘాట్‌ల పరిశీలన
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

# వసంత పంచమిని ఘనంగా నిర్వహించాలి







**నిర్మల్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బాసరలో పర్యటించిన కలెక్టర్ వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గోదావరి పుష్కర ఘాట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రదేశంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా అవసరమైన గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా అవసరమైన విద్యుత్ దీపాలను అమర్చాలని సూచించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం విఐపి గెస్ట్ హౌస్‌లో అధికారులతో కలిసి వసంత పంచమి వేడుకల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాసరలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల పర్యవేక్షణకు భైంసా ఆర్డిఓ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి పుష్కర ఘాట్, ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో 108, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్‌ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో అలంకరించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ కోమల్ రెడ్డి, బాసర దేవాలయ ఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఈ సందీప్, తహసిల్దార్ పవన్ చంద్ర, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది, పాల్గొన్నారు.





# పెద్దపులి సంచారంతో బెంబేలెత్తుతున్న ప్రజలు

## కన్నాల అడవిలో పులి సంచారం





**బెల్లంపల్లి, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శివారు అటవీ ప్రాంతంలో ఆడపెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. రెండు రోజులుగా పెద్ద బుగ్గ అటవీ ప్రాంతంలో పులి సంచారాన్ని అటవీ అధికారులు గుర్తించారు. ఈ మేరకు పులి సంచారం పాదముద్రలను కూడా అధికారులు అధికారికంగా గుర్తించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అటవీ ప్రాంతం నుంచి పెద్దపులి రెండు రోజుల క్రితం కాసిపేట, బెల్లంపల్లి మండలాల్లోని అటవీ ప్రాంతంలోకి ప్రవేశించింది. ఈ సమాచారంతో పెద్దపులి జాడ కోసం ఎఫ్ ఆర్ వో పూర్ణచందర్ ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. బెల్లంపల్లి మండలం కన్నాల పంచాయతీ పరిధిలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం, కాసిపేట మండలం బుగ్గ గూడెం అడవి ప్రాంతంలోనూ పులి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు పాదముద్రల ద్వారా గుర్తించారు. పెద్దపులి అడుగులను పరిశీలిస్తూ ఫారెస్ట్ అధికారులు ఎప్పటికప్పుడు ఫాలో అవుతున్నారు. అటవీ అధికారులు ఆడపులి కదలికల పై నిత్యం నిఘా పెట్టి గమనిస్తున్నారు. ఆడపులి గర్భంతో ఉన్నట్టు అటవీ శాఖ అధికారులు తెలిపారు. కన్నాల అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారంతో సమీప ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం సంచరిస్తున్న పెద్దపులి బెల్లంపల్లి పట్టణంలోని కుంట రాములు బస్తీలోని నీలగిరి తోటలోకి ప్రవేశించినట్లు అధికారులు గుర్తించారు. కుంట రాములు బస్తీకి కూతవేటు దూరంలోనే పెద్దపులి కదలికలు ఉండటంతో ప్రజలు బెంబేలుతున్నారు. జనావాసాలకు దగ్గరికి చేరిన పెద్దపులి సంచారం ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. ఫారెస్ట్ అధికారులు అప్రమత్తమై ప్రతిక్షణ్ణం పులి సంచార కదలికలను పరిశీలిస్తున్నారు. బెల్లంపల్లి, కాసిపేట మండల ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా జనావాసాలకు చేరువగా ఉన్న అటవీ ప్రాంతాలకు దగ్గరగా గ్రామాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

# దుర్ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పాల్వాయి



**కాగజ్‌నగర్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్‌పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాయ్స్ హాస్టల్‌లో ఈరోజు మధ్యాహ్నం గ్యాస్ సిలిండర్ లీకై మంటలు రేగి దుర్ఘటన జరిగిన విషయాన్ని తెలుసుకొని హాస్టల్ను సందర్శించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా కిచెన్ షెడ్డు మరియు హాస్టలు డార్మిటరీలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులతో వారి బాగోగులు తెలుసుకొని చదువుపై శ్రద్ధ పెట్టాలని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అద్దె భవనంలో దుర్భరమైన స్థితిలో చదువుకుంటున్నారని, ఈ విషయాన్ని ఎం జె పి గురుకుల సొసైటీ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత భవనం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా గురుకులాలు అద్దె భవనంలో నడుస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే శాశ్వత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని, కేంద్ర ప్రభుత్వం గురుకుల భవనాల నిర్మాణానికి సహాయం అందిస్తుందని తెలియజేశారు.



# పంటలు ఎండిపోతున్నాయి.. నీటిని విడుదల చేయండి

**ఇచ్చోడ, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పొచ్చెర, కనుగుట్ట శివారు గ్రామాల రైతులు బోథ్ ఖరాత్వడ చెరువు నుండి కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలని శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ పంటలు ఎండిపోతున్నాయని, కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసినట్లయితే పెద్ద వాగు పైన ఉన్న చెక్ డ్యామ్ నిండే ఆస్కారం ఉందని, దీంతో చివరి తడి పంటలకు నీరు పెట్టి పంటలను కాపాడుకుంటామని తెలిపారు. రానున్న రోజుల్లో మక్క, జొన్న పంటలకు నీరు పెట్టకపోతే పంటలు ఎండిపోయే ఆస్కారం ఉందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ మీ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని, త్వరలో పరిష్కరిస్తామని రైతులకు చెప్పారు.





### గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరకు
## రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఉట్నూర్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

మందమర్రి మండలం బొక్కల గుట్టలో ఈ నెల 14,15,16, జరిగే మైసమ్మ మహా జాతరకు రావాలని ఆదివాసీ నాయకపోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ,గాందారి ఖిల్లా ఆలయ కమిటీ ప్రతినిధులు శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్బంగా జాతర పోస్టర్‌లను ఆవిష్కరించారు. సంఘం నాయకులు పెద్ది భార్గవ్, భైరినేని లక్ష్మణ్, మూతి గంగాధర్, మాజీ సర్పంచ్ భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ పోటీలు



**బెజ్జూర్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలం సులుగుపల్లి గ్రామపంచాయతీలో కొనసాగుతున్న కొమరం భీమ్ స్మారక క్రికెట్ క్రీడలు శుక్రవారం ముగిశాయి. ఈ క్రీడల్లో సులుగుపల్లి టీం ప్రథమ స్థానం, బెజ్జూర్ టీం ద్వితీయ స్థానం సాధించారు. మొదటి బహుమతి 20, 000, రెండవ బహుమతి 15 000 అందజేసినట్లు నిర్వాహ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడం సంతోష్ ,కర్పత రామయ్య, బొర్కుట్ అశోక్ ,ఆత్రం రామయ్య ,తలండి మల్లేష్, నందరం, కళ్యాణ్, కెప్టెన్ నాగభూషణ్, పేదం కిషన్ రావు, నైతం నవీన్, పోరిశెట్టి వాగయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగికి పదవీ
## విరమణ అనేది అనివార్యం

**ఆసిఫాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్సై సుధాకర్ యొక్క పదవి విరమణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ పొందుతున్న ఎస్సై సుధాకర్‌ని జిల్లా పోలీస్ సంఘం ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమంలో ఎస్పీ శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్ఐ సుధాకర్ 1989లో పోలీసు శాఖలో సివిల్ పోలీసు కానిస్టేబుల్ నియామకమై, గడిచిన 36 సంవత్సరాల సర్వీస్‌లో వారికి అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందారని అన్నారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణాప్రతాప్, ఆర్.ఐ అంజన్న, డి.సి.ఆర్.బీ ఇన్స్పెక్టర్ శేఖర్, డి.పీ.ఓ ఏవో శ్రీనివాస్ రెడ్డి,సి.సీ కిరణ్, సూపరింటెండెంట్స్, అర్.ఎస్.ఐ ఓదెలు, పోలీస్ సంఘం వైస్ ప్రెసిడెంట్ స్వామి, సిబ్బంది, ఎస్ఐ సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించాలి







**నిర్మల్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రోజువారి ఆకస్మిక పాఠశాలల తనిఖీల్లో భాగంగా శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని ముజ్గి ఉన్నత,ప్రాథమిక పాఠశాలలు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో అలాగే ఉపాధ్యాయులతో విద్యావిషయక విషయాలను షేర్ చేసుకున్నారు. సిలబస్ పూర్తి, 10 తరగతి విద్యార్థులకు ప్రత్యేకత తరగతుల నిర్వహణ తదితర అంశాల పై విద్యార్థులతో అడిగి డిఇఓ సంతృప్తి వ్యక్తం చేశారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఉపాధ్యాయులను సూచించారు.వార్షిక పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులు,ఉపాధ్యాయులు నిత్యం విధిగా పాఠశాలకు హాజరుకావాలని సూచించారు.ఉన్నత పాఠశాల ఆవరణలోనే కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలలో రికార్డులను పరిశీలించారు.చిన్నారులతో కాసేపు మాట్లాడారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం రుచికరంగా వండి వడ్డించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నర్సారెడ్డి ఆ పాఠశాల,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డిఇఓ రామారావు క్యారిర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ అంశంపై నిర్మల్ పట్టణంలోని పంచశీల్ బి.ఎడ్ కళాశాలలో కొనసాగుతున్న రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.రానున్న పదో తరగతి పరీక్షల్లో మూడోసారి రాష్ట్రంలో నిర్మల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెడతామన్న హామీని పాల్గొన్న ఉపాధ్యాయుల నుండి చేతులెత్తించి మరీ హామీ పొందారు.ఈ కార్యక్రమంలో మామడ మండల విద్యాధికారి వైవి రమణారెడ్డి, ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**టీఎన్జీవో భవనంలో...**

జాతీయ ఎయిడ్స్ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవో భవన ఆవరణలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోటీలను డిఇఓ రామారావు ప్రారంభించారు.

## గుడుంబా స్వాధీనం



**బెజ్జూర్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండలం రంగాపూర్ వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా లంబాడి కూడా గ్రామానికి చెందిన కుసోట్ మంజి అనే వ్యక్తి లంబడిగూడెం నుండి బెజ్జూరుకు అతని మోటార్ సైకిల్ పై పది లీటర్ల గుడుంబా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోలీసులు పది లీటర్ల గుడుంబా మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి



**ముథోల్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

పదవ తరగతివిద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైనా ముథోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సంద ర్శించారు. ఈ సందర్భంగా10, తరగతుల విద్యార్థులకుసంబంధించిన హాజరు పట్టి తదితరవి పరిశీలించారు. 10వ తరగతి విద్యా ర్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని అన్నారువిద్యార్థులను అడిగి పాటలు సరిగ్గా చెబుతున్నారు లేదా అని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సలహా సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**ఆసిఫాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి ఫిబ్రవరి 1 వ తేదీ నుండి ఫిబ్రవరి 28 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలు వెల్లడించారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆపైపోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



### కులం పేరుతో దూషించిన
## వ్యక్తిని అరెస్ట్ చేయాలి

**ఆదిలాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి ఆధ్వర్యంలో డిఎస్పీ జీవన్ రెడ్డిని ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిశారు. ఇటీవల యువజన సంఘాల అధ్యక్షులు బాలశంకర్ కృష్ణపై కులం పేరుతో దూషించి, భయభ్రాంతులకు గురి చేసిన శ్యామల ప్రశాంత్‌ని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షులు అల్లూరి భూమన్న, కార్యనిర్వాహన అధ్యక్షులునవీన్, నాయకులు చందాల రాజన్న, సందీప్, శశికాంత్, క్రాంతి కుమార్, ఈర్ల దయాకర్, గైని ప్రకాష్ ఉన్నారు.

### సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు
## దరఖాస్తుల స్వీకరణ

**నిర్మల్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

రైతులు వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో సౌరవిద్యుత్ను ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చని విద్యుత్ శాఖ ఎస్ఈ సుదర్శనం తెలిపారు. టీజీ రెడ్కో సంస్థ అర్హతగల లబ్ధిదారుల నుంచి సోలార్ ప్లాంట్ పెట్టుకోవడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోందని తెలిపారు. 4 వేల ఎండబ్ల్యూ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి రైతులు, వ్యవసాయ ఉత్పత్తి సంఘాలు, రైతు సమూహాలు, నీటి వినియోగదారుల సంఘాలు, సహకార సంఘాలు, స్వయం సహాయక బృందాలు, పంచాయతీలు, గ్రామ సంస్థలు, మండల సమాఖ్యలు, డెవలపర్స్ అర్హులన్నారు. ఒక మెగావాట్ సౌర విద్యు త్ ప్లాంటు ఏర్పాటు చేసుకోవడానికి 3.5 నుంచి4 ఎకరాల భూమి అవసరం ఉంటుందన్నా రు. బంజరు భూములు, వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములను ఆదాయ వనరుగా మార్చుకుని, 25 ఏళ్లు నిలకడైన ఆదాయం పొందాలన్నారు. రైతులు www.tgredco.telangana. gov.in వెబ్సైట్ ద్వారా ఫిబ్రవరి 22 లోపు దరఖాస్తులు సమ ర్పించాలన్నారు. సమాచారం కోసం టీజీ రెడ్కో డీజీఎం 6304903933, జీఎం 9000550974ను సంప్రదించాలన్నారు.



# మహిమాన్వితం.. బాసర క్షేత్రం..!

చదువుల మాత సరస్వతీ దేవి కొలువై ఉన్న బాసర సరస్వతీ అమ్మవారి క్షేత్రానికి ఉత్సవకళ సంతరించు కుంది. శనివారం నుండి మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు అధి కారులు ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో చివరి రెండు రోజులు భక్తుల రద్దీ అధి కంగా ఉండే అవకాశం ఉంది. ఈ సారి ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల కోసం ప్రతిసారిలాగే ఈ సారి కూడా దేవస్థానం ఆధ్వర్యంలో అదనపు క్యూ లైన్లు తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి వసతి వంటి ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాన్నింటికి రంగురంగు విద్యుత్ దీపాలతో అలంకరించారు.

■ నేటి నుంచి 'వసంత' వేడుకలు ■ ఏర్పాట్లలో ఆలయాధికారులు ■ ఏటా వైభవోపేతంగా ఉత్సవాలు ■ భారీగా తరలి రానున్న భక్తులు

**ముథోల్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

దక్షిణ భారతదేశంలో అత్యంత మహిమాన్విత క్షేత్రంగా పేరొందిన బాసర శ్రీజ్ఞాన సరస్వతీ ఆలయంలో వసంత పంచమి వేడుకలు శనివారం నుంచి మూడు రోజులపాటు కొనసాగనున్నాయి. మనశ్శాంతి ప్రసాదించే ప్రాంతంగా పేరొందిన ఈ క్షేత్రంలో అమ్మవారి జన్మదినాన్ని ఏటా వైభవోపేతంగా జరుపుతుంటారు. బాసర సరస్వతీ అమ్మవారిని వ్యాసమహర్షి ఇసుకతో ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పురాణాలు చెబుతున్న ప్రకారం.. భారత యుద్ధాన్ని చూసి చలించిన వ్యాసమహర్షి ప్రశాంత చిత్తంతో తపస్సు చేయడానికి ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నారు. ధ్యానముద్రలో ఉన్న ఆయనకు శక్తిరూపం నీడలా కనిపించి వెనువెంటనే మాయమైంది. దీంతో ఆ రూపం ఎవరిదా..? అని తన దివ్యదృష్టితో చూడగా శ్రీజ్ఞాన సరస్వతీ అమ్మవారు కనిపించింది. పూర్తిరూపం కనిపించకపోవడానికి కారణం అడగగా భూలోకంలోని పాపకార్యాల కారణంగా ఇక్కడ పూర్తి రూపాన్ని చూపెట్టలేకపోతున్నానని అమ్మవారు చెప్పింది. ప్రతీరోజు గోదావరిలో ధ్యానం చేసి పిడికెడు ఇసుకను నచ్చిన స్థానంలో వేయాలని, ఇలా వేసిన ఇసుకతో తన పూర్తిరూపం తయారవుతుందని, అనంతరం జ్ఞాన సరస్వతీగా అందరికీ దర్శనమిస్తానని అమ్మవారు తెలిపింది. ఇలా ఇసుకతో వ్యాసమహర్షి ప్రతిష్ఠించిన సరస్వతీ అమ్మ వారి జన్మదినాన్ని ఏటా జరుపుతారు.

ఈ ఆధునిక యుగంలో చదువే సమస్తానికి మూలం.. విద్యతోనే పిల్లలు సభ్యమానవులై, మంచి జీవితాన్ని గడపగలుగుతారు. కవి, లేఖకుడు, సమీక్షకుడు, ఆలోచనాపరుడు, పాఠకుడు, గాయకుడు, సంగీతజ్ఞుడు, తార్కికుడు, అధ్యాపకుడు, ప్రవక్త, ఉపదేశకుడు, జ్యోతిష్కుడు, వక్త మొదలైన వారందరికీ కావలసింది మంచి విద్య, వాక్పటుత్వం. వాక్చాతుర్యం ద్వారానే వ్యక్తులు ఇతరులపై ప్రభావం చూపగలుగుతారు. సంగీత, ఇతర లలిత కళలకు కూడా సరస్వతి అధిష్ఠాన దేవత. పవిత్రంగా, మన:పూర్వకంగా, నిర్మలమైన మనస్సుతో ఆరాధిస్తేచాలు ఆ చదవులమ్మ ప్రసన్నమై కోరిన విద్యలు ప్రసాదిస్తుంది. సరస్వతీ దేవి సకల విద్యాస్వరూపిణి. మనం నోటితో ఏదైనా మధురంగా మాట్లాడుతున్నామంటే అది ఆ తల్లి చలవే.. ఆమె అంతర్వాహినిగా ఉండటం వల్లే మనలో మేథాశక్తి పెంపొందుతుంది. ఆమె అనుగ్రహం లేకపోతే అజ్ఞానాంధకారంలో కొట్టుమిట్టాడవలసిందే.. అందుకే ఆ చల్లని తల్లి అనుగ్రహం ప్రతి ఒక్కరికీ అవసరం. వాక్కు, బుద్ధి, విద్య, జ్ఞానాలకు, భాషకు, లిపికి అధిష్ఠాన దేవత సరస్వతీ దేవి. ఆమె వీణా పుస్తక ధారిణి. శుద్ధ సత్వ స్వరూపిణి. హంస ఆమె వాహనం. సరస్వతి బ్రహ్మదేవుని నాలుకయందు నివసిస్తుంది.. పలుకు తేనెల బంగారు తల్లి. వేదాలకు జనయిత్రి. తెల్లని వన్నెలు విరజిమ్ముతూ, తెల్లని వస్త్రాలు ధరించి, వీణ, పుస్తకాలు చేదాల్చి, రత్న భూషణాలు మెడలో ధరించి, సకల శాస్త్రాలకూ ఆది దేవత అయిన సరస్వతీదేవి ఆవిర్భవించింది. ఆమె దయ ఉంటే మూర్ఖుడు సైతం పండితుడు కాగలడు.. ఆమెను తృణీకరించిన మహాపండితుడు సైతం జ్ఞానభ్రష్టునిగా, వివేకశూన్యునిగా మారి సర్వం పోగొట్టుకుని పిచ్చివాడయిపోతాడు. అందుకే ఆ తల్లి కరుణ కోసం పరిపరివిధాల ప్రాధేయపడదాం.

**సరస్వతీ దేవి ఇతర నామాలు...**

సరస్వతీ దేవి పలు నామాలతో విలసిల్లుతోంది. భారతి, మహా విద్య, వాక్, మహావాణి, ఆర్య, బ్రాహ్మి, కామధేను, బీజగర్భ, వీణా పాణి, శారద, వాగీశ్వరి, గాయత్రి, వాణి, వాగ్దేవి, విద్యావాచస్పతి తదితర నామాలున్నాయి..

**అక్షరాభ్యాసానికి అనుకూలం...**

విద్యారంభానికి మంచి ముహూర్తం ఉత్తరాయణం. అంటే మా ఘ, ఫాల్గుణ, చైత్ర, వైశాఖ, జ్యేష్ఠమాసాల్లో శుక్లపక్షంలో విదియ, తదియ, పంచ మి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు,అశ్వని, మృగశిర, ఆర్ధ, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషేకం, రేవతి నక్ష త్రాలు శ్రేష్ఠం. మంగళ,శనివారాలు తప్ప వారాలన్నీ మంచివేనని విరచిత ధర్మసింధు పేర్కొంది.

యా కుందేందు తుషారహార
ధవళా యా శుభ్ర వస్త్రాన్వితా
యా వీణా వరదండ మండిత
కరా యా శ్వేత పద్మాసనా
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతి
భిర్దేవైస్సదా పూజితా
సామాం పాతు సరస్వతీ
భగవతీ నిశ్శేష జాడ్యాపహా

అని స్థుతిస్తాం సరస్వతీ దేవిని. ఆ తల్లిని పూజిస్తే బుద్ధి వికాసం కలుగుతుందని, సకల శుభాలూ సమకూరుతాయని భక్తుల విశ్వాసం.



**ఇష్టమైన నైవేద్యాలు...**

వెన్న, పెరుగు, పాలు, వరి లేదా జొన్న పేలాలు, నువ్వుండలు(తెల్లవి), బెల్లం, తేనే, మిఠాయి, చెరకు ముక్కలు, తెల్లధాన్యాల అటుకులు, అన్నం, తెల్లని లడ్లు, బియ్యము, గోధుమ పిండితో చేసిన నేతి పిండివంటలు, అరటిపళ్లు, పటిక బెల్లం, నేతి పాయసం, కొబ్బరికాయ, కొబ్బరినీరు, రేగుపండ్లు. బాసరలో జ్ఞాన సరస్వతీ దేవి ఆలయం చాలా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. ఇది వేదవ్యాసునిచే ప్రతిష్ఠింపబడిందని స్థల పురాణం చెబుతోంది. సరస్వతీదేవి జన్మదినమైన వసంత పంచమి నాడే కాక సంవత్సరం పొడవునా ఇక్కడ అక్షరాభ్యాసాలు ఎక్కువగా జరుగుతుంటాయి.



# నేడు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

■ 'నిర్మలమ్మ' కరుణపై ఆశలు ■ ఆదిలాబాద్ - ఆర్మూర్ రైల్వేలైన్ ప్రస్తావన వచ్చేనా
■ ఆదిలాబాద్‌లో విమానాశ్రయం, సీసీఐ పున: రుద్ధరణ కల నెరవేరేనా
■ పెండింగ్ బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరయ్యేనా

**(ప్రభాత సమాచారం, ప్రతినిధి)**

కేంద్రంలో మూడోసారి కొలువుదీరిన ఎన్డీఏ ప్రభుత్వం నేడు తొలి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. 2025-26 సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్ను ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాపై వరాలు కు రిపిస్తారా.. నిధులు కేటాయించి మురిపిస్తారా లేదా అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతేడాది పార్లమెంట్ ఎన్నికలు ముందుండడంతో అప్పట్లో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే ఆ బడ్జెట్లో జిల్లాకు ఎలాంటి స్వాంతన చేకూరలేదు. ఈ నేపథ్యంలో రానున్న సంవత్సరానికి సంబంధించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేటాయింపులు చేస్తారా లేదా అనేదానిపై ఆసక్తిగా గమనిస్తున్నారు. అంతే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అమలు చేస్తున్న పథకాలకు ప్రాధాన్యత కల్పిస్తారా లేదా అనేది కూడా చూడాల్సిందే. మొత్తంగా జిల్లా సమగ్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ తోడ్పాటునందిస్తుందా లేదా అనేది మరికొద్ది గంటల్లో తేలిపోనుంది.

**కేంద్ర బడ్జెట్‌పై జిల్లా వాసులు భారీ ఆశలు...**

దూరభారాన్ని తగ్గించేందుకు ఆదిలాబాద్-ఆర్మూర్ వయా పటాన్ చెరువు రైల్వేలైన్ నిర్మాణానికి గతంలోనే కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు సరిపడ నిధులను మంజూరు చేయక పోవడంతో సర్వే దశలోనే ఉంది. ఇటీవలే సర్వే పనులు దాదాపుగా పూర్తయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూ రుచేస్తేనే రైల్వే లైన్ నిర్మాణం పనులు ముందుకు సాగుతాయని చెబుతున్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ జిల్లాలో పర్యటించి ఎన్నిల ప్రచారాన్ని చేపట్టారు. అప్పట్లో జిల్లా అభివృద్ధికి ఎలాంటి హామీలు ఇవ్వలేదు. దీంతో కొంత నిరాశనే ఎదురైంది. అయిన బీజేపీ పార్టీకి చెందిన అభ్యర్థినే పార్లమెంట్ సభ్యుడిగా జిల్లావాసులు గెలిపించారు. దీంతోనైనా కేంద్ర ప్రభుత్వం జిల్లాపై కనికరం చూపుతుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. అంతేకా కుండా.. గత పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీజేపీ పార్టీకి చెందిన అభ్యర్థిని గెలిపించినప్పటికీ.. ఎలాంటి ప్రయోజనం దక్కలేదన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కాగా, ఈసారి పార్లమెంట్ స్థానంతో పాటు ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, కాగజ్‌నగర్ అసెంబ్లీ స్థానాలను సైతం బీజేపీ పార్టీకే కట్టబెట్టడంతో ఉమ్మడి జిల్లాలో పార్టీ బలపడిందంటున్నారు.

**సీసీఐ ప్రస్తావన వచ్చేనా..?**

ఎన్నికల సమయంలో సీసీఐ పరిశ్రమను పునరుద్ధరిస్తామని హామీలు ఇస్తున్న రాజకీయ పార్టీలు ఎన్నికల తర్వాత ఆ విషయాన్నే పూర్తిగా మర్చి పోతున్నాయంటున్నారు. దీంతో జిల్లా వాసుల ఆశలు గల్లంతవుతున్నాయి. ఈ సారైనా కేంద్ర బడ్జెట్‌లో సీసీఐ పరిశ్రమ పునరుద్ధరణ అంశం ఉంటుందని అందరు అంచనా వేస్తున్నారు. కానీ ప్రభుత్వం బడ్జెట్లఓ ఏ మేరకు నిధులు కేటాయిస్తుందో వేచిచూడాల్సి ఉంది. ప్రతిసారి ఎన్నికల సమయంలో సీసీఐని తెరమీదకు తెస్తున్న బీజేపీ దాననుగుణంగా నిధులను కేటాయించకపోవడంతో జిల్లా వాసులు నిరాశకు గురవుతున్నారు. అలాగే ఆదివాసీలు అధికంగా నివసిస్తున్న ఆదిలాబాద్ జిల్లాకు గిరిజన యూనివర్సిటీ, కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఎయిర్ పోర్ట మంజూరు చేయాలని జిల్లా వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాల సాధనకు

# ఉపాధ్యాయులు కృషి చేయాలి

**నిర్మల్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**



పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలాని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సంబంధిత శాఖల అధికారులతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మూడుసార్లు హాజరు విధానం ప్రారంభించినట్లు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని ఆదేశించారు. వేరే గ్రామాల నుంచి పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా బస్సులను నడిపేలా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న ఐదు రోజుల లోపల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామ సభలను ఏర్పాటు చేసి, విద్యార్థుల తల్లిదండ్రులని ఆహ్వానించాలన్నారు. ఈ గ్రామ సభలలో విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య యొక్క ఆవశ్యకతను వివరించి, విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించాలన్నారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్, ఫిజిక్స్ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని, ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని, పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. తరచూ తరగతులకు గైర్హాజరయ్యే విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు క్రమం తప్పకుండా బడులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించిన కాంగ్రెస్

**ఆదిలాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వి.నరేందర్ రెడ్డిని ఖరారు చేసింది. ఈ మేరకు శుక్రవారం ఏఐసీసీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో 42 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. దాంతో పాటు ఆరు పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో మొత్తం 3.41 లక్షల గ్రాడ్యుయేట్ ఓట్లున్నాయి. ఒకప్పుడు బీఆర్ఎస్‌కు ఈ ప్రాంతం కంచుకోటగా ఉండగా.. తాజాగా ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండటం హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ స్థానంతోపాటు మెదక్- నిజామాబాద్-ఆది లాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్-నిజా మాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్ని కలు నిర్వహించనున్నారు. ఏకకాలంలో ఒకే సమయంలో రెం డు ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టి.జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రఘోత్తంరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరు ఇరువురి పదవీకాలం మార్చి 29వ తేదీన ముగియనుంది. భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్‌ను అనుసరించి ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలుకానున్నది. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, 13న ఉపసంహరణ, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడిస్తారు.



## అమర వీరులకు నివాళులు
# అర్పించిన మంత్రి, ఎమ్మెల్యే

**ఇంద్రవెల్లి, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో అనాడు జల్ ,జంగల్,జమీన్ నినాదంతో పాటు హక్కుల కోసం పోరాడి అమరులైన ఇంద్రవెల్లి ఆదివాసి వీరులకు జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఘన నివాళుర్పించారు. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విట్టల్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ కంది శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బుడుందేవ్‌కు పూజలు చేసిన
# మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



**ఉట్నూర్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో కొలువుదీరిన ఆదివాసుల ఆరాధ్య దైవం బుడుందేవ్‌కు జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు సీతక్క, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విట్టల్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సత్తు మల్లేష్,మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ, నియోజకవర్గ ఇంచార్జీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో మహిళ మృతిపై ఆందోళన

**మంచిర్యాల, జనవరి 31 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల నగరంలోని జన్మ భూమి నగర్‌లో ఉన్న ప్రైవేటు ఆస్పత్రిలో మహిళ మృతిపై కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల కారం.. దండేపల్లి మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన ముత్తె రాజేశ్వరి (55) గురువారం అస్వస్థతకు గురి కాగా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు గుండెకు స్టెంట్లు వేయాలని చెప్పగా.. రూ. 1.50లక్షలు చెల్లించారు. రాత్రికి రెండు స్టెంట్లు వేసినట్లు చెప్పిన వైద్యులు శుక్రవారం వరకు ఐసీలో ఉంటుందని, ఎవరూ వెళ్లొద్దని తెలిపారు. శుక్రవారం చనిపోయినట్లు చెప్పడంతో ఆస్పత్రి ఎదుట బంధువులు ఆందోళనకు దిగారు. వైద్యం వికటించి చనిపోయిందని ఆరోపించారు. ఆస్పత్రి వైద్యుడు వికాస్ను సంప్రదించగా.. ఆలస్యంగా ఆస్పత్రికి తీసుకొచ్చారని, అ యినా తమ ప్రయత్నం చేశామని, నిర్లక్ష్యం లేదని తెలిపారు. ఘటనపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని స్థానిక సీఐ తెలిపారు.

# ‘పది’ పరీక్షలపై సమీక్ష



**మంచిర్యాల, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
స్థానిక సైన్స్ సెంటర్లో పదో తరగతి పరీక్షలపై డీఈవో యాదయ్య శుక్రవారం సమీక్షించారు. హాజీపూర్, భీమారం, నస్పూర్, చెన్నూర్, దండేపల్లి, మందమర్రి, జైపూర్, లక్షెట్టిపేట, మంచిర్యాల మండలాల ప్రభుత్వ, కేజీబీవీ, ఎయిడెడ్, టీజీఎంఎస్ పాఠశాల ప్రధానో పాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే సిలబస్ పూర్తి చేసినందుకు శనివారం నుంచి పునశ్చరణ తరగతులు నిర్వహించాలని సూచించారు. వందశాతం ఫలితాల సాధనకు ప్రణాళికలు ఏమిటో అడిగి తెలుసుకున్నారు. ప్రతీ యూనిట్ స్లిప్ టెస్ట్ నిర్వహిస్తూ విద్యార్థులతో మరింత సాధన చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీజీఈ దామోదర్రావు, డీసీఈబీ కార్యదర్శి భీంరావు, సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణమూర్తి, డీసీఈబీ సహాయ కార్యదర్శి కుమారస్వామి, ఎంఈవోలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు బాసరలో శ్రమదానానికి ఎమ్మెల్యే పిలుపు

**ముథోల్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
బాసరలో వసంత పంచమి ఏర్పాట్ల గురించి మూడు రోజులుగా ప్రభుత్వానికి, అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని ముథోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ ఆరోపించారు. శుక్రవారం బాసరలో ఆయన ఏర్పాట్లు పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. బాసరలో నిర్వహించే ప్రధాన వేడుకల్లో వసంత పంచమి అత్యంత ప్రత్యేకమైందని తెలిపారు. సరస్వతీ అమ్మవారి జన్మదినం సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారని పేర్కొన్నారు. భక్తులకు తగినట్లు ఏర్పాట్లు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. వసంత పంచమి వేడుకలను వైభవోపేతంగా జరపాలని తాను స్వయంగా ఇన్చార్జి మంత్రి సీతక్కతోపాటు ఉన్నతాధికారులకు పలుసార్లు విన్నవించినట్లు తెలిపారు. వరుసగా మూడు రోజుల నుంచి స్థానిక అధికారులకు సూచించినా ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. హిందూ దేవాలయాలపై వివక్ష ఎందుకని ప్రశ్నించారు.

**నేడు బాసరలో శ్రమదానం..**
వసంత పంచమి వేడుకల ఏర్పాట్లలో నిర్లక్ష్యంపై తాను నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మెల్యే రామారావుపటేల్ తెలిపారు. గోదావరి నది పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. పుణ్యస్నానాలాచరించే భక్తులకు నీటి శుభ్రత ఎందుకు చేయడంలేదని ప్రశ్నించారు. అతిముఖ్యమైన ఈ ఉత్సవాలను నిర్లక్ష్యం చేస్తే ఊరు కోబోమని హెచ్చరించారు. శనివారం ఉదయం బీజేపీ శ్రేణులు బాసరకు రావాలని పిలుపునిచ్చారు.

# మీ సేవలు నేటి తరం వారికి ఆదర్శం కావాలి



**బజార్‌హత్నూర్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గుంజల శంకర్ గత కొన్ని రోజుల నుంచి తహసీల్దార్‌గా విధులు నిర్వహించి శుక్రవారం పదవి విరమణ పొందడంతో వారికి స్థానిక పద్మావతీ కళాశాలలో ఎంపీ గోడం నగేష్, అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డిఓ వినోద్ కుమార్‌లు కార్యక్రమానికి హాజరై పదవీ విరమణ పొందిన గుంజల శంకర్ సన్మాంచారు. ఈ కార్యక్రమానికి పలు మండల తహసీల్దార్లు మండల నాయకులు హాజరై మాట్లాడారు. మండలంలో గత కొన్ని రోజుల నుంచి విధులు నిర్వహించిన తహసీల్దార్ ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూశారు. దీంతో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు సేవల అందించిన అధికారులకు ప్రజల గుండెలో గుర్తు ఉంచుకుంటారని అన్నారు. అదే విదంగా ఉద్యోగ విరమణ పొందిన శంకర్ కుటుంబ సభ్యులతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జల్కె పాండురంగ్, బిఆర్ఎస్ పార్టీ యూత్ కన్వీనర్ దుబ్బుల చంద్ర శేఖర్, నాయకులు చిల్కూరి భూమన్న, నానం రమణ, అల్కె గణేష్, కొత్త శంకర్, మేకల వెంకన్న, రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి
# తైక్వాండో పోటీల్లో ప్రతిభ



**ఆదిలాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటారు. రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్లో జనవరి 27 నుంచి 30 వరకు నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో 14 పతకాలతో సత్తాచాటారు. ఇందులో రెండు స్వర్ణం, ఆరు రజతం, ఆరు కాంస్య పతకాలున్నాయి. క్రీడాకారుల్లో విద్మహి ఓ స్వర్ణంతో పాటు రజతం, కాంస్య పతకాలను తన ఖాతాలో వేసుకుంది. వందన శ్రీ స్వర్ణ పతకం సాధించగా, ఏంజెల్ రజత, కాంస్య పతకాలతో నిలిచింది. ఇక కీర్తన, శృతి, దివ్య, వనితలు రజత పతకాలు సాధించగా, వీరేష్, శివకుమార్, ప్రణయ్, అభి కాంస్యాలతో సత్తా చాటారని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్, కార్యదర్శి వీరేష్ తెలిపారు. సత్తా చాటిన క్రీడాకారులకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, శ్రీహరి, వెంకటస్వామి తదితరులు అభినందనలు తెలిపారు.

## అటవీశాఖ ఆంక్షలపై
# ఆందోళన చేస్తాం

### మండల పరిరక్షణ కమిటీ సభ్యులు
### రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానాలు

**జన్నారం, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
మండల రహదారి మీదుగా వాహనాల రాకపోకలపై అటవీశాఖ ఆంక్షలపై ఆందోళనలు ఉధృతం చేస్తామని మండల పరిరక్షణ కమిటీ సభ్యులు హెచ్చరించారు. మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ సామాజిక కార్యకర్తలు, పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల అధ్యక్షులు, విద్యార్థి సంఘాల నాయకులు, కుల, వర్తక, వ్యాపార సంఘాలు, మేధావులతో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు తీర్మానాలు చేసుకున్నారు. రెండు రోజుల క్రితం జన్నారం వాసి మోబీన్‌పై దాడి చేసిన అటవీ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. వాహనాల రాకపోకలపై అటవీశాఖ విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చెకోస్టుల వద్ద స్థానికులమని ఆధార్ కార్డు చూపించి రావాలని ఎమర్జెన్సీ పరిస్థితిని తెస్తున్నారని ఆరోపించారు. మండల వ్యాప్తంగా కార్యాచరణ రూపొందించి సోమవారం నుంచి ఆందోళనలు తీవ్రతరం చేయడానికి నిర్ణయించారు. సమావేశంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు భరత్ కుమార్, మాజీ ఎంపీటీసీ రియాజొద్దీన్, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, సుభాష్ రెడ్డి, మోహన్రెడ్డి, సీపీఐ కార్యదర్శి తిరుపతి, ఎన్ఎస్ఎరీఐ జిల్లా కార్యదర్శి అజ్మల్ ఖాన్, సీపీఎం నాయకులు లింగన్న, సామాజిక కార్యకర్తలు భూమాచారి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాంజీగోండ్ చరిత్రను రక్షించుకోవాలి

### సిలబస్‌లో పాఠ్యాంశంగా చేర్చాలి...
### స్మారక కవిసమ్మేళనంలో సాహితీవేత్తలు

**నిర్మల్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ పోరాటయోధుడు, తొలి దశ స్వతంత్ర సంగ్రామోద్యమ సమయంలోనే నిజాం, బ్రిటిష్ సైన్యాలపై వీరోచితంగా పోరాడిన రాంజీగోండ్ చరిత్రను పరిరక్షించుకోవాల్సిన అవసరముందని సాహితీవేత్తలు అన్నారు. నిర్మల్ పెన్షనర్స్ భవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాకు చెందిన కవులు, రచయితలు, చరిత్రకారులు సాహితీగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... రాంజీ గోండ్ చరిత్ర భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పలువురు చరిత్రకారులు, వ్యాసకర్తలు 165 సంవత్సరాల క్రితం నిర్మల్ జిల్లా చారిత్రక నేపథ్యంను వివరించారు. ఇదే సమయంలో నిజాం రజాకార్లతో బ్రిటిష్ సైన్యం ఏకమై దొంగదెబ్బతీసి నిర్మల్ పట్టణ సమీపంలోని మర్రిచెట్టుకు ఒకేసారి రాంజీ గోండ్ సహా ఏకంగా 1000 మందిని ఉరితీసిన చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా రాంజీ గోండ్ వీరోచిత పోరాట అంశాలపై వినిపించిన కవితలు అలరించాయి. 50 మంది వరకు పద్య కవిత్వం, వచన కవిత్వం వినిపించగా మరో 10 మంది చారిత్రక రచనల రూపంలో నివేదించారు.





## ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**ఖానాపూర్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపై బీఆర్ఎస్ నాయకులు కావాల ఫోన్ చేసి రెచ్చగొట్టే మాటలు మాట్లాడే విధంగా వీడియో క్లిప్ పెట్టి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అసత్య ప్రచారాలను మానుకోవాలని లంబాడ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు అజ్మీర నందు నాయక్ అన్నారు. జన్నారంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తిపై, అతనికి సహకరిస్తున్న బీఆర్ఎస్ నాయకులను గుర్తించి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతి, కవ్వాల్ మాజీ సర్పంచ్ శేషారావు, ధర్మో నాయక్ రవి నాయక్ బన్సీలాల్ లింబా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీల్లో ఆదిలాబాద్‌కు తృతీయ స్థానం



**ఆదిలాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
68వ తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనవరి 29 నుండి 31 వరకు మెదక్ జిల్లా తూప్రాన్ లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో ఉమ్మడి జిల్లా బాలబాలికల జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. తృతీయ స్థానం కోసం హోరాహోరీగా జరిగిన పోరులో బాలుర విభాగంలో కరీంనగర్ జట్టును ఓడించగా, అటు బాలికల జట్టు మెదక్‌పై గెలుపొంది మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు కోచ్ మేనేజర్లు స్నేహ కుమారి, భవ్యత, నగేష్ రాజశేఖర్‌లు తెలిపారని ఆదిలాబాద్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి కాంతారావు పేర్కొన్నారు. జిల్లా బాల బాలికల జట్టు తృతీయ స్థానం కైవసం చేసుకోవడం పట్ల డీఈఓ ప్రణీత, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

## దరఖాస్తు గడువు పొడిగింపు

**నిర్మల్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
దివ్యాంగులు జీవనోపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ప్రవేశపెట్టిన దివ్యాంగులకు ఉపాధి, పునరావాస పథకం దరఖాస్తు గడువు ఫిబ్రవరి 12 వరకు పెంచినట్లు జిల్లా సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి ఫైజాన్ అహ్మద్ తెలిపారు. ఈ పథకం కింద బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా 50 వేల సబ్సిడీతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 21 యూనిట్ల ద్వారా 10.50 లక్షల సబ్సిడీ మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన దివ్యాంగులు tgobmms. cgg.gov.in ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుని వయసు 21 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలని, కనీసం 40 శాతంపైన వైకల్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు గ్రామీణ ప్రాంతవాసులైతే వార్షిక ఆదాయ పరిమితి రూ.1.5 లక్షల లోపు, పట్టణ ప్రాంత వాసులైతే రూ.2 లక్షలులోపు వార్షిక ఆదాయం ఉండాలని తెలిపారు. మరింత సమాచారం కోసం జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల, కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## 3న క్షయ నిర్మూలనపై అవగాహన



**ఆదిలాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 3న పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ మాల సంఘ భవనంలో క్షయ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు క్షయ నివారణ అధికారి డాక్టర్ సుమలత తెలిపారు. శుక్రవారం ఆర్ఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సుమలత ను కలిసి క్షయ నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 3న నిర్వహించే సదస్సులో ఆర్ఎంపీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంపి అసోసియేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు రామోజీ వీరాచారి, ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కావటి రమేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బోజారెడ్డి సుభాష్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి గజానన్ చౌహాన్ పాల్గొన్నారు.

## చేతగానితనానికి నిదర్శనం కేసీఆర్



**నేరడిగొండ, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వం తమదని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జీ మంత్రి సీతక్క అన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ఈ అంశంపై చర్చించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి సీఎం సవాల్ విసిరారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం నాగోబాను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో నేరడిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఫాంహౌస్‌లో ఉండి వచ్చిన వారికి.. సోది చెప్పడం కాదంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. ధనిక రాష్ట్రమంటూ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారన్నారు. రుణమాఫీ చేయలేదంటున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్నారని.. ఆయన అసెంబ్లీకి వస్తే అందుకు సంబంధించిన లెక్కలు సైతం చెబుతామని స్పష్టం చేశారు. కేసీఆర్ అప్పులు అప్పగించినా.. అధైర్య పడకుండా తాము పథకాలు అమలు చేస్తున్నామన్నారు. వందల ఎకరాల ఫాంహౌస్‌లకు రైతుబంధు ఇస్తే తాము వరి రైతులకు బోనస్, గ్యాస్‌ను రూ.500 సబ్సిడీ ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులకు కన్నీలు వస్తాయి తప్పా ప్రజలకు రావటం లేదని అన్నారు. దళితుల గురించి మాట్లాడే నైతిక అర్హత కేసీఆర్‌కి ఉందా అన్నారు.

**గజేందర్ గట్టిగా ఉండు..**
తన పర్యటనలో భాగంగా నాగోబా ఆలయాన్ని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో భాగంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ఆడే గజేందర్ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలే లక్ష్యంగా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. నీ సేవలను అధిష్టానం గుర్తిస్తుందని, నీవెనకాల నేనున్నానని, గజేందర్ గట్టిగా ఉండు అని మంత్రి సీతక్క అన్నారు.

## ప్రజలకు చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయి : డిపిఓ



**జన్నారం, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
విధి నిర్వహణలో ప్రజలకు చేసిన సేవలే స్థిరస్థాయిగా నిలుస్తాయని మంచిర్యాల డిపిఒ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం జన్నారం మండల ఎంపీడీవో ఠాగూర్ శశికళ పదవి విరమణ సందర్భంగా పాల్గొని మాట్లాడారు. ముందుగా వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు, డిపిఒ వెంకటేశ్వరరావు తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎం ఈ ఓ విజయ్ కుమార్, బదిలీపై వెళ్లిన ఈవోపీఆర్డి రమేష్ ఎంపీడీవో శశికళ దంపతులను శాలువాతో సత్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జన్నారం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపి ఉత్తమ ఎంపీడీవోగా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమే అన్నారు. కానీ ప్రజలకు చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయి అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు లకావత్ శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరు నరసయ్య, వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు, లతా సరిత, శ్రీ పాల్ వినోద్ కుమార్ కరుణ విశ్వ శ్రీ వరలక్ష్మి రమేష్ శ్రీకాంత్ మహేష్ విజయ్ కుమార్, రాహుల్ రమేష్ సాగర్ రాజేశ్వరి లావణ్య మధు కుమార్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వెదురు వస్తువుల తయారీతో ఆర్థికాభివృద్ధి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
వెదురు వస్తువుల తయారీతో మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలోని సాలెగూడ గ్రామంలో గల వెదురు ప్రాసెసింగ్ యూనిట్ను శుక్రవారం పరిశీలించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వెదురుతో వినూత్న వస్తువులు తయారు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఏపీఓ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

**విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి...**
వసతిగృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, వంటశాల, సరుకులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యనందించాలన్నారు. ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నూతన మెనూ ప్రకారం భోజనం అందించారు. భోజనం కోసం తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులు వినియోగించాలని సూచించారు.

## ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు

**ఆసిఫాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
గుర్తింపు కార్డులు, ధ్రువపత్రాల కోసం జిల్లాలో అర్హులైన ట్రాన్స్ జెండర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారాల ద్వారా స్థిరమైన ఆదాయం పొందుతూ ట్రాన్స్ జెండర్లు సాధారణ జీవితం గడపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమశాఖ ద్వారా పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న 42 మంది ట్రాన్స్ జెండర్లకు ధ్రువపత్రాలు అందించినట్లు తెలిపారు. వివరాలకు జిల్లా సంక్షేమశాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రవి కుమార్ను సంప్రదించాలని సూచించారు.

## గంగాపూర్ జాతరకు ఆహ్వానం

**ఆసిఫాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**
మండలంలోని గంగాపూర్ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 11 నుంచి 13 వరకు మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహించే జాతరకు రావాలని శుక్రవారం మంత్రి సీతక్కకు ఉట్నూర్‌లో ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వాన పత్రిక అందించారు. అలాగే ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, పీసీసీ కార్యదర్శి సత్తు మల్లేశ్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, కాంగ్రెస్ నాయకులతో ఆత్రం సుగుణను ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాదావు, ఆలయ చైర్మన్ జయరాం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లావుడ్య రమేశ్, నాయకులు సుదర్శన్ గౌడ్, గంటుమేర, మురళీ, విమలేష్, తులసీరాం, దత్తు, రాంచందర్, విమల, పల్లాస్, రాజేశ్ పాల్గొన్నారు.





# ఆదివాసీల సంక్షేమానికి భరోసా

- నాగోబా దర్బార్ వేదికగా అధికారులు, ప్రజాప్రతినిధులు ■ నాగోబా దర్బార్‌పై ఎన్నికల ఎఫెక్ట్? ■ 'కోడ్'తో అంతా గజిబిజి
- దర్బార్ వేదికపైకి ప్రజాప్రతినిధుల రాకతో అధికారుల హైరానా ■ పక్క గదిలోకి వెళ్లిన వైనం ■ విస్తుపోయిన ఆదివాసీ నేతలు
- నాగోబాను దర్శించుకుంటున్న ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులు ■ గదిలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఆదివాసీలు









**ఇంద్రవెల్లి, జనవరి 31 (ప్రభాత సమాచారం)** ఆదివాసీలు అత్యంత పవిత్రంగా పూజలు చేసే నాగోబా సన్నిధిలో శుక్రవారం జరిగిన దర్బార్ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి తలిగింది. నాగోబా దర్బార్‌ను ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం దృష్ట్యా అధికారులు నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో కొలువుదీరిన నాగోబా జాతరకు రోజు రోజుకు జనం తాకిడి పెరుగుతుంది. నాగోబాకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్, ఆలయ చైర్మన్ మెస్రం ఆనంద్ రావ్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్, డీఎఫ్ఓ ప్రశాంత్ పాటిల్, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, రాయి సెంటర్ జిల్లా మేడి మెస్రం దుర్గు, ఐటీడీఏ ఏపీఓ వసంత రావ్, పీవీటీజీ ఏపీఓ మెస్రం మనోహర్ జిల్లా స్థాయి అధికారులు, మెస్రం వంశీయులు పాల్గొన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, ఎస్పీ, జిల్లా స్థాయి అధికారులు నాగోబా ఆవరణలో గొవడ్‌లోని వంశీయులతో మాట్లాడారు. కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించాలి : జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క**

ఆదివాసులు సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని, వీటిని భావి తరాలకు అందించాలని దర్బార్‌లో పాల్గొన్న వారందరికీ సూచించారు. ఆదివాసుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

**ఆర్జీలన్ని పరిస్కరిస్తాం : కలెక్టర్ రాజర్షి షా**

నాగోబా జాతరలో నిర్వహించిన దర్బార్‌లో ఆదివాసులు సమస్యలపై అందించిన ఆర్జీలను పరిష్కరిస్తాం. ఈ నెల 28 నుండి నాగోబా జాతర ఘనంగా నిర్వహిస్తున్నాం. గత దర్బార్‌లో స్వీకరిం చిన ఆర్జీల వివరాలను తెలుసుకుంటాం. ఐటీడీఏ ద్వారా గిరిజనుల అభివృద్ధికి, విద్య, వైద్యం, ఉపాధిపై శ్రద్ధ తీసుకుంటున్నాం. దేశంలోనే రెండో గిరిజన జాతరగా పేరొందిన నాగోబా విశేషాలు, చరిత్రను మరింత ముందుకు వెళ్లేలా వంశీయులు, ఆదివాసులు కృషి చేయాలి.

**ఫ్రెండ్లి పోలీసింగ్‌తో ముందుకు వెళ్తున్నాం : ఎస్పీ గౌస్ ఆలం**

జిల్లాలో ప్రజలకు మరింత దగ్గర అయ్యేందుకు ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ముందుకు వెళ్తున్నాం. మారుమూల గ్రామాల్లోని వైద్య శిబిరాలు, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నాం. మీ సర్వీస్.. మీ సేవ కోసం పని చేస్తున్నాం. ఏదైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

**అందరికీ సందిర్క్ రాం.. రాం : ఖుష్బూ గుప్తా, ఐటీడీఏ పీఓ**

నాగోబా దర్బార్‌లో ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా ప్రజలందరినీ దృష్టిలో ఉంచుకుని గొండీ భాషలో సందిర్క్ రాం... రాం..అని సంబోధించారు.అందరికీ సకల సౌకర్యాలు ఐటీడీఏ ఆధ్వర్యంలో కల్పిస్తున్నామన్నారు.

**అన్ని సమస్యలు పరిష్కరించాలని : నాయకుల డిమాండ్**

ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వేదికపై పాల్గొన్న ఆదివాసి సంఘాల నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యా, ఉపాధి, వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గ్రామాల్లో కనీస సౌకర్యాల కల్పన కోసం అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు ప్రతి ఇంటింటికీ అందించాలన్నారు. ఇప్పటికీ చాలా మంది ఆదివాసులకు భూములు అన్యాక్రాంతం అయ్యాయని, ఆర్వోఎఫ్ఆర్ భూములకు పట్టాలు ఇవ్వాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**అడవి ఉందంటే ఆదివాసీల వల్లే : ప్రశాంత్ పాటిల్, డీఎఫ్ఓ**

జిల్లాలో అడవి ఉందంటే ఆదివాసీల వల్లనే అని డీఎఫ్ఓ ప్రశాంత్ పాటిల్ అన్నారు. జిల్లాలో ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు 30 వేలు ఇచ్చామన్నారు. అర్హులైన ఆర్వో ఎఫ్ఆర్ భూములకు కరెంట్ సౌకర్యం కల్పిస్తామ న్నారు. వన్య ప్రాణుల వల్ల నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు.

**ఆకట్టుకున్న నృత్యాలు..**

నాగోబా జాతరలో గిరిజనుల్లో వివిధ తెగలకు చెందిన జానపద సాంస్కృత నృత్యాలు ఆకట్టుకున్నాయి. గొండీ, దింసా, గుస్సాడీ తదితర పాటలపై విద్యార్థులు, పెద్దలు, మహిళలు, చిన్నారులు డ్యాన్సులు చేశారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించే వికాసం ప్రత్యేక బాలబడి చిన్నారులు చేసిన డ్యాన్స్‌తో అందరితో చప్పట్లు కొట్టిచ్చేలా చేసింది.

**దర్భార్ వేదికపై అయోమయ పరిస్థితులు..**

జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ ఎంపీ సోయం బాపురావ్, జీసీసీ చైర్మన్ కోట్నాక్ తిరుపతి, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పార్టీ జిల్లా పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు మల్లేశ్, పార్టీ నాయకులతో పాటుగా బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కేస్లాపూర్‌లోని నాగోబాను వేరు వేరుగా దర్శించుకున్నారు. అనంతరం వేరు వేరుగా వారు స్టేజ్ వద్దకు రాగానే ఒక్కసారిగా స్టేజీపై ఉన్న జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, ఎస్పీ, ఉట్నూర్ ఏఎస్పీ, ఉట్నూర్ సబ్ కలెక్టర్, ట్రైని కలెక్టర్‌తో పాటుగా అధికారులు వెళ్లిపోవడంతో దర్భార్‌లో పాల్గొన్న ఆదివాసులు, ప్రజలకు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు వేరు వేరుగా ఉపన్యాసాలు ఇచ్చారు.
















# ఏకంగా రూ.30 కోట్లు

## ప్రియాంక చోప్రాకు టాప్ రెమ్యునరేషన్

బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లాంగ్ గ్యాప్ తర్వాత ఈ భామ ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29తో ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పైకి గ్రాండ్ రీఎంట్రీకి రెడీ అయిందని తెలిసిందే. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇదిప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా అని తెలిసిందే. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందట. ఇదే నిజమైతే రీఎంట్రీ తర్వాత ప్రియాంకా చోప్రా తీసుకుంటున్న భారీ మొత్తం అవుతుందంటున్నారు సినీ జనాలు. మరి దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ప్రియాంకా చోప్రా ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. రాంచరణ్ నటించిన తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది.





## స్టైలిష్‌తో అదరగొడుతున్న ఆ హీరో భార్య

అల్ట్రా స్టైలిష్ లుక్‌లో మెరిసిపోతున్నదెవరో గుర్తు పట్టారా? ఆమె ఓ టాలీవుడ్ హీరో సతీమణి. పెళ్లికి ముందు పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. సహాయక నటిగానూ మెరిసింది. పెళ్లి తర్వాత కుటుంబానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చి సినిమాలకు దూరమైయింది. అయితే సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్ లో ఉంటోంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ గ్లామర్ అండ్ ఫ్యాషనబుల్ ఫొటోస్, వీడియోలను అందులో షేర్ చేస్తుంటుంది. అలా తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోలు తెగ వైరలవుతున్నాయి. హీరో సతీమణి ఇంత స్టైలిష్ లుక్‌లోకి మారిపోయిందేంటి? అని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ ఈ అందాల తార ఎవరో గుర్తు పట్టారా? తను మరెవరో కాదు వరుణ్ సందేశ్ సతీమణి వితికా షేరు. వితిక 11 సంవత్సరాల వయస్సులో బాలనటిగా తన నటన జీవితాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత సందడి, రమ్మంది నాదం, భీమిలి కబడ్డీ జట్టు, ప్రేమ ఇష్క్ కాదల్, పడ్డానండి ప్రేమలో మరి, మహాబలిపురం సినిమాల్లో హీరోయిన్ గా, సహాయక నటిగా అలరించింది.

## నెట్టింట ఆకట్టుకుంటున్న కోయ్ కోయ్ కోడిని కోయ్ లిరిక్స్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్, రామ్ నారాయణ్ కాంబోలో రాబోతున్న లేటెస్ట్ మూవీ 'లైలా'. ఈ సినిమాను షైన్ స్క్రీన్ పిక్చర్స్, ఎస్ఎమ్‌టీ అర్చన ప్రజెంట్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. అయితే ఇందులో ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్‌డే సందర్భంగా థియేటర్స్‌లో విడుదల కానుంది. ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, స్టయికింగ్ గ్లిమ్స్, సాంగ్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ చిత్రంలో విశ్వక్ సేన్ ఫస్ట్ టైం లేడీ గెటప్‌లో కనిపించ బోతున్నాడన్న సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమాపై మరింత క్యూరియాసిటీ నెలకొన్నది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్ అయినటువంటి 'ఓహో రత్తమ్మ.. నాగ రత్తమ్మ' ఫుల్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ప్రస్తుతం ఈ సాంగ్ సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటుంది. అయితే ఈ సాంగ్ మధ్యలో బాగా వైరల్ అయిన 'కోయ్ కోయ్ కోడిని కోయ్' అనే లిరిక్స్ వాడటం ఇప్పుడు హైలెట్ అవుతోంది. కాగా దీనికి పెంచల్ దాస్ లిరిక్స్ అందిస్తూ పాట పాడారు. అలాగే మధు ప్రియ కూడా ఈ సాంగ్ పాడింది. కాగా విశ్వక్ సేన్ 'వెళ్లి పోమాకే' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి.. ఆ తర్వాత ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించాడు. ప్రస్తుతం 'లైలా' మూవీతో పాటు ఫంకీ సినిమాలో కూడా నటిస్తున్నాడు.



# కొత్త స్క్రిప్ట్ రెడీ..

## కమల్‌హాసన్ ట్వీట్

కమల్ హాసన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి థగ్ లైఫ్. మణిరత్నం డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో కమల్ హాసన్‌ను ఓ రిపోర్టర్ మీ నెక్స్ట్ ప్రాజెక్ట్ విక్రమ్ 2 గురించి చెప్పాలని అడిగాడు. అయితే విక్రమ్ 2పై కామెంట్ చేయకుండా.. నేను మరొక స్క్రిప్ట్ సిద్ధం చేశానన్నాడు కమల్ హాసన్. అంతేకాదు ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి కూడా వెళ్తుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. మరి కమల్ హాసన్ ఎలాంటి కథ రెడీ చేశాడు.. ఇంతకీ ఈ మూవీని స్వయంగా నటిస్తూ.. కమల్ హాసనే డైరెక్ట్ చేస్తాడా..? వేరే వారికి దర్శకత్వ బాధ్యతలు అప్పగిస్తాడా..? అనేది మాత్రం సస్పెన్స్ నెలకొంది. థగ్‌లైఫ్ చిత్రంలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీని కమల్ హాసన్–ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్–ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

## ప్రభాస్ వంటకాలకు ఆ హీరోయిన్ ఫిదా



గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ. ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ప్రభాస్ ఇంటి నుంచి పసందైన రుచులతో కూడిన భోజనం సెట్స్‌కు వస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రభాస్ తన ఆతిథ్యంతో ఊపిరాడకుండా చేస్తాడని ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు చాలా సందర్భాల్లో కూడా చెప్పారు. కాగా ఇప్పుడు ప్రభాస్ ఇంటి విందుకు ఫిదా అయిపోయిన వారి జాబితాలో ఫౌజీ హీరోయిన్ కూడా చేరిపోయింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది. సెట్స్‌లో బ్రేక్ టైంలో ప్రభాస్ కిచెన్‌లో వండిన హోం ఫుడ్‌ను ఆరగించింది ఇమాన్వీ. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో గ్లింప్స్ షేర్ చేసింది. రుచికరమైన యమ్మీ యమ్మీ భోజనం రుచి చూపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.

## భారీ అంచనాలను పెంచుతున్న వీడి-12



లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వీడీ12. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్–శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. విజయ్ దేవరకొండ ఇందులో పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం.



# బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత

**మంచిర్యాల, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

బాలికల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు. శుక్రవారం బేటి బచావో - భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, చదువులపై ప్రత్యేక శ్రద్ధ కలిగి, ఉత్తమ లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. బాలికలు, మహిళల సంక్షేమం కోసం న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటుందని, ఏదైనా సలహా కోసం డిఎల్ఎస్ఎ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 15100 లో సంప్రదించాలని తెలిపారు. ప్రతి ఆడపిల్ల సమాజంలో భద్రతాయుతమైన జీవనాన్ని గడిపే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం జిల్లా మహిళా, సంక్షేమ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఆపత్కర




పరిస్థితిల్లో బాలికలు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ను సంప్రదించాలని తెలిపారు. పిల్లల రక్షణ కొరకు పోక్సో చట్టం ద్వారా బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నామని, బాలికలు, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త సౌజన్య, డిస్ట్రిక్ట్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ మహమ్మద్ సందాని, మహిళాసాధికారత కేంద్రం, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## మంచిర్యాల నగరంలో మౌలిక
# వసతుల కల్పనకు కృషి
### మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ శివాజీ



**మంచిర్యాల, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల కార్పొరేషన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కార్పొరేషన్ కమిషనర్ శివాజీ అన్నారు. మంచిర్యాల కమిషనర్ శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. 2019 గ్రూప్-2లో కమిషనర్ ఉద్యోగం సాధించి, సెక్రటేరియట్‌లో ఏఎస్వోగా బాధ్యతలు చేపట్టారు. బదిలీపై ఇక్కడికి వచ్చిన ఆయన మాట్లాడుతూ విలీన మున్సిపాలిటీ గ్రామాలకు సంబంధించి అన్ని రికార్డులు తీసుకోవడంతోపాటు ఆయా ప్రాంతాల ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నస్పూర్ మున్సిపల్ కమిషనర్ సతీష్, మంచిర్యాల కార్యాలయ డీఈ మసూద్ అలీ, టీపీవో సంపత్, టీపీఎస్ శ్యామ్, మున్సిపల్ మేనేజర్ విజయ్ కుమార్, ఏఈ రా జ్ కుమార్, ఏఈ అఫ్రిన్ తబస్సుం, రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది కమిషనర్‌కు స్వాగతం పలికారు.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**నర్సాపూర్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు మద్యం మత్తులో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కోడె ప్రభాకర్ (40) భార్య నాలుగేళ్ల క్రితం మృతి చెందింది. అప్పటినుంచి ప్రభాకర్ మద్యానికి బానిసయ్యాడు. జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో పవర్ ఎలక్ట్రానిక్స్ పై వర్క్‌షాప్

**ముథోల్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

బాసర ట్రిపుల్ ఐటీలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'పవర్ ఎలక్ట్రానిక్స్ ఫర్ ఎలక్ట్రిక్ వెహికల్ అప్లికేషన్స్' అనే అంశంపై శుక్రవారం వర్క్షాప్ ప్రారంభించారు. మూడురోజులపాటు వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు ఓఎస్‌ఓ ప్రొఫెసర్ మురళీధర్షన్ తెలిపారు. ట్రి పుల్‌ఐటీ ఏవో రణధీర్ సాగితో కలిసి ఆయన వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిరైస్ టెక్నాలజీస్ సీఈవో డాక్టర్ కవిత కిరణ్ ప్రసాద్ మాట్లాడారు. ప్రపంచ సాంకేతి క రంగంలో ఎలక్ట్రికల్ ప్రాక్షన్ మోటార్ వెహికల్స్ నడపడం నూతన విప్లవానికి దారి తీసిందన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలకు ఎలక్ట్రానిక్స్ బ్యాటరీ మోటార్లు ఇతర వ్యవస్థలకు విద్యుత్ శక్తి ప్రవాహాన్ని నిర్వహించడంతో అనేక లాభాలున్నాయ న్నారు. స్విట్జర్లాండ్‌లోని బ్రగ్స్ లిఫ్టింగ్ అప్లికేషన్ ఇంజినీర్ డాక్టర్ శ్రీరామ్ రంగరాజన్ పవర్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికల్లో అధునాతన సాంకేతికతపై



ఎలాంటి మార్పులు తీసుకురావాలో వివరించారు. కోఆర్డినేటర్లు లక్ష్మణ్ ముత్యం, వినయ్ కుమార్, హెచ్ వోడీ భావుసింగ్ భూక్య, అసోసియేట్ డీన్స్ డాక్టర్ మహేశ్, డాక్టర్ విఠల్, డాక్టర్ చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

**ఆసిఫాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆసిఫాబాద్ డిపోలో ముగింపు సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా రవాణా అధికారి శ్రీరామ్ చందర్, డిపో మేనేజర్ శ్రీ విశ్వనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ రామ్ చందర్ మాట్లాడుతూ డ్రైవింగ్ అనేది చాలా క్లిష్టమైన పని అని, రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకొని డ్రైవర్లు డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఆర్టీసీలో ప్రమాదాల రేటు చాలా తక్కువగా ఉందని దీనిని ఇలాగే కొనసాగించాలని డ్రైవర్లకు పలు సూచన చేశారు. అసిఫాబాద్ డిపోలో ప్రమాదాల రేటు తక్కువగా ఉండడాన్ని రవాణా అధికారి ప్రశంసించారు, ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రమాదాల రేటు తగ్గించడంలో డ్రైవర్ల కృషి ఎంతో ఉందని ఆసిఫాబాద్ డిపోలో డ్రైవర్లు చాలా బాగా డ్రైవింగ్ చేస్తూ ప్రమాద రహిత డిపోగా చేశారన్నారు, ఈ సందర్భంగా గత 30 సంవత్సరాలుగా ప్రమాద రహిత డ్రైవింగ్ చేసిన డ్రైవర్లు అన్వర్ ఖాన్, కుతుబుద్దీన్ మరియు జమీల్ ఖాన్ లకు ఉత్తమ డ్రైవర్లుగా ప్రశంసా పత్రము మరియు పథకాన్ని పథకాలతో పథకాన్ని మరియు శాలువాతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ఆఫీస్ సూపరెంటెంట్ శ్రీనివాస్, గ్యారేజ్ ఇంచార్జి ఉదయ్, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**బోథ్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ధన్నూర్ 'బి' గ్రామంలో ఉంటున్న తన కూతురుకు బియ్యం బస్తాలు తెస్తూ.. రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి చెందాడు. ఎస్సై ఎల్.ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన ఏనుగు లక్ష్మారెడ్డి (55) బోథ్ మండలం ధన్నూర్ 'బి' గ్రామంలో ఉండే తన కూతురు మార లావణ్యరెడ్డి ఇంటికి ఐదు క్వింటాళ్ల బియ్యాన్ని తీసుకుని ఆటోలో వస్తున్నాడు. మండలంలోని కుచులాపూర్ శ్రీవేంకటేశ్వర ఆలయ సమీపంలో బోథ్ నుంచి ఆదిలాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఆటో డ్రైవర్ గంజేవార్ వసంతకృష్ణ వేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న లక్ష్మారెడ్డి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో డ్రైవర్ వసంతకృష్ణ తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రథమ చికిత్స అనంతరం నిర్మల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. తన కోసం బియ్యం తెస్తూ తండ్రి మృతి చెందగా కూతురు లావణ్యరెడ్డి కన్నీరుమున్నీరుగా విలపించింది. మృతుడి అల్లుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# రాష్ట్రపతికి రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

**బెజ్జూర్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

దేశ ప్రథమ మహిళ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, సోయా గాంధీ అవహేళన చేసే విధంగా మాట్లాడిన తీరు దేశ ప్రజలందరినీ కించపరిచినట్లేనని జిల్లా ఆదివాసి కొలవార్ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు మేడి సతీష్ అన్నారు. శుక్రవారం బెజ్జూర్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ మాట్లాడుతున్న సమయంలో వెరీ బోరింగ్ నో కామెంట్స్ అంటూ చేసిన వ్యాఖ్యల పట్ల వెంటనే క్షపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాహుల్ గాంధీ రాష్ట్రపతిని గౌరవిస్తూ క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో మేడే పుల్లయ్య, మండల యువజన అధ్యక్షులు మనేపెల్లి వెంకటేష్, నాయిని మారుతి, మేకల గొంతు, మనేపెల్లి నరేష్, కొమురం భీం జిల్లా సహాయక కార్యదర్శి పోల్కా వెంకటేష్, ఆదివాసీ నాయ కులు, యువకులు పాల్గొన్నారు.



# అచ్చం అడవి బిడ్డల వస్త్రాధారణలో నేతలు





**ఇంద్రవెల్లి, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

- **ఆకట్టుకున్న మంత్రి సీతక్క వస్త్రాధారణ**
- **ధోతి, పంచెతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఆత్రం సక్కు, నాయకులు**
- **జాతరలో హల్‌చల్ చేసిన నాయకులు**

అడవి బిడ్డల ఆరాధ్య దైవమైన నాగోబా జాతరలో కాంగ్రెస్ నాయకులు సాధారణంగా ఆదివాసులు ధరించే వస్త్రాధారణతో వచ్చి హల్ చల్ చేస్తు అడవి బిడ్డలను ఆకట్టుకొన్నారు. మంత్రి సీతక్క వస్త్రాధారణ మహిళలను విశేషంగా ఆకట్టుకోంది.మెడ నిండుగా ఆభరణాలు ధరించి మణికట్టుకు,దండలకు కడియాలు, నడుముకు వడ్డాణం ధరించి అడవి పూల సౌరభాలతో ముగ్ధ మోహనంగా, ముద్ద బంతి పూవుల తయారై అచ్చం అడవి ఒడిలో బతుకు పోరాటం చేస్తున్న ఆదివాసీ మహిళలాగా సీతక్క కనిపించించింది.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదివాసుల సంప్రదాయ దుస్తులు ధోతి, అంగి, పంచెలో కనిపించారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు సంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. ఆదివాసులు తమ సంస్కృతి సంప్రదాయాలను కంటికి రెప్పల్లా కాపాడుకోవాల్సిన అవసరముందని, నేతలు అబి.ప్రాయపడ్డారు. ఆదివాసి సంస్కృతి ఉట్టిపడే నాగోబా జాతరలో నాయకులు ప్రజా ప్రతినిధులు సాంప్రదాయ దుస్తు ల్లో వచ్చి ఆదివాసులను పలకరించడంతో ఆదివాసీలు నాయకులను చూసి సంతోషం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో
# సీనియర్ జర్నలిస్ట్ కరీం

**ఆదిలాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**



త్వరలో జరుగనున్న ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ కరీం దిగనున్నారు. పోటీ చేసేందుకు అయన అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. జర్నలిస్టుగా, సామాజిక కార్యకర్తగా సూపరిచితుడైనా సయ్యద్ కరీం నాలుగు దశబ్దాలుగా ప్రధాన తెలుగు దిన పత్రికల్లో పని చేసిన ఆయన అనేక సమస్యలను వెలికి తీసి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రధా న పాత్ర పోషించారు. అభ్యుదయ భావాలు కలిగి ఉన్న ఆయనకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో పరిచయాలు ఉన్నాయి. 2013లో ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఆయన 'ప్రభాతసమాచారం' తెలుగు దినపత్రికకు సంపాదకుడిగా పనిచేస్తున్నారు.

# పత్తి ధరను తగ్గించిన సీసీఐ.. నష్టపోతున్న రైతులు



**ఆదిలాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వాకం ఫలితంగా రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులకు మద్దతు ధర కల్పించి వారికి అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కార్పొరేట్ సంస్థలాగా వ్యవహరిస్తూ అన్నదాతలను నష్టాలకు గురిచేస్తుంది. ఆదిలాబాద్ జిల్లాలో వానాకాలం సీజన్‌లో రైతులు నాలుగు లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేయగా 40 లక్షల క్వింటాళ్ల పంట దిగుబడి వచ్చింది. అధికారులు జిల్లాలోని 9 మార్కెట్ యార్డులలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పత్తి క్వింటాలుకు రూ.4521 మద్దతు ధర ప్రకటించింది. అక్టోబర్ చివరి వారంలో పంట కొనుగోలు ప్రారంభం కాగా డిసెంబర్ నెలాఖరు వరకు మద్దతు ధరతో పంట కొనుగోలు చేశారు. అయితే పంట నాణ్యత సరిగా రావడం లేదంటూ సీసీఐ అధికారులు రూ.100 తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. తాము నాణ్యమైన పంటను విక్రయానికి తీసుకువస్తున్నామని రైతులు చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో రైతులు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. మార్కెటింగ్ శాఖ అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో పంటను సీసీఐకి విక్రయిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వం స్పందించి పత్తికి మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

## నాగోబాను దర్శించుకొన్న
# మంత్రి సీతక్క ఎమ్మెల్యే బొజ్జు



**ఇంద్రవెల్లి, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువు దిరిన నాగోబాకు జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క గారు,ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దర్బార్‌లో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వేడ్మ బొజ్జు పటేల్ పాల్గొని మాట్లాడారు. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని అన్నారు. పుష్య మాసం ఆదివాసులకు అత్యంత పవిత్రమైనదని,అందరూ సంప్రదాయ తెల్ల దుస్తులు ధరించి, ఎంతో నియమనిష్టలతో భక్తి శ్రద్ధలతో దేవతలను పూజిస్తారన్నారు. మెస్రం వంశీయులు కేస్లాపూర్ నుండి మొదలుకొని జన్నారం మండలం హస్తినమడుగు వరకు క్రమశిక్షణతో తెల్లదుస్తులు ధరించి,కాలినడకన వెళ్లి పవిత్ర గంగాజల సేకరణ చేయడం తరతరాలుగా వస్తున్న ఆచారామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నాగోబా ఆలయ అభివృద్ధికి కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు.నాగోబా జాతర నిర్వహణకు ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాటు చేసిందన్నారు.ప్రజలపై నాగోబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.పాడి పంటలు బాగా పండాలని, ప్రపంచమంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విట్టల్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సత్తు మల్లేష్ ,మాజీ ఎంపీ సోయం బాపురావు ,మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ,ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ కంది శ్రీనివాస్ రెడ్డి, మెస్రం వంశీయులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హైనా.. జనం హైరానా

**ఆదిలాబాద్, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

దట్టమైన అడవుల్లో మాత్రమే కనిపించే క్రూర జంతువు హైనా మావల అడవుల్లో సీసీ కెమెరాల్లో ప్రత్యక్షమైంది. ఉమ్మడి జిల్లాలో మావల హరితవణంలోని సీసీ కెమెరాల్లో ఈ చిత్రం శుక్రవారం కనిపించింది. దాంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ గులాబ్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఎప్పుడో కొన్ని సంవత్సరాల క్రితం కనిపించకుండా పోయిన హైనాలు తిరిగి మావలా హరిత వనంలో కనిపించడం సంతోషంగా ఉందన్నారు. ఇవి దట్టమైన అడవుల్లో మాత్రమే ఉంటాయని తెలిపారు. ఇవి పులులను, సింహాలను సైతం వేటాడి తింటాయని అన్నారు. అలాంటిది జిల్లాలో ఇవి కనిపించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు చెక్ చేసే క్రమంలో ఈ విషయం బయటపడిందని, హైనా రోడ్డు దాటుతుండగా కెమెరా కంట పడిందని తెలియజేశారు. ఇంకా హైనాలు ఈ అడవుల్లో ఎన్ని ఉన్నాయో తెలుసుకుంటామని, వీటిని రక్షించేందుకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ క్రూర జంతువు గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ పెంచికల్‌పేట అడవుల్లో కనిపించినట్లు సీనియర్ అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

## కుంభమేళాలో తప్పిపోయిన నిర్మల్ జిల్లా
# కడెం మండల వాసులు

**కడెం, జనవరి 31 (ప్రభాత సమాచారం)**



కుంభమేళాలో నిర్మల్ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలు అదృశ్య మయ్యారు. కడెం మండలం పెద్దబెల్లాల్ జీపీ పరిధిలోని ఉప్పరి గూడే నికి చెందిన బెల్లపు సత్తెవ్వ, కల్లెడ గ్రామానికి చెందిన ఏనుగుల బుచ్చవ్వ మిస్సయ్యారు. ఈనెల 27న జగిత్యాలకు చెందిన బంధువులతో కలిసి మొత్తం 11 మంది మహిళలు ప్రత్యేక వాహనంలో ఈనెల 29న ప్రయాగ్జ్ చేరుకున్నారు. వాహనాన్ని ముందే పార్కింగ్ చేయడంతో పుణ్యస్నానాలు ఆచరించేందుకు జగిత్యాలకు చెందిన మరో ఇద్దరు మహిళలతో కలిసి వీరు ఆటోలో గంగానదికి వెళ్లారు. ఈ నలుగురు తిరిగిరాకపోవడంతో బంధువులు గాలించారు. అయినా అచూకీ లభించలేదని సమాచారం. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కల్లెడకు చెందిన బుచ్చవ్వ కుమారులు మల్లేశ్, మహేశ్ శుక్రవారం తల్లి జాడ కోసం ప్రయాగ్ వెళ్లారు.

# మందమర్రి మున్సిపల్ కమిషనర్‌గా రాజలింగు

**మందమర్రి, జనవరి 31 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపల్ కమిషనర్ గా తుంగపిండి రాజలింగు ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రామగుండం కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ గా పని చేస్తున్న ఆయనను మందమర్రి మున్సిపల్ కమిషనర్ గా బదిలీ పోస్ట్ ఇచ్చారు. గతంలో పని చేసిన ఎన్. వెంకటేశ్వర్లును వనపర్తికి బదిలీ అయ్యారు.